క్లుప్తంగా

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



కేదారిలంకలో ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తున్న సర్పంచ్

కపిలేశ్వరపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూపొందించిన ఆరోగ్యశ్రీ కార్డులతో పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు కలుగుతుందని మండపేట నియోజకవర్గ సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు వీధి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని కేదారిలంకలో వైద్య ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్యశ్రీ కార్డులను శనివారం సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ యర్రంశెట్టి నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షులు పోలిశెట్టి గణేష్ చేతులు మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు ద్వారా మెరుగైన వైద్యాన్ని సకాలంలో పొందే సదుపాయం కలుగుతుందన్నారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

రామచంద్రపురం: పట్టణంలోని సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా నేడు (ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.విజయానంద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శీలంవారి సావరం, రాజగోపాల్ సెంటర్, కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణం ఏరియా, వైఎస్సార్ నగర్, రైలు గట్టు, శాంతినగర్, గణేష్ నగర్, వెల్ల రోడ్డు, ఆర్కోస్ ఫ్యాక్టరీ, బీర్ ఫ్యాక్టరీ, తోట వారి వీధి, అఫీషియల్ కాలనీ ప్రాంతాలకు విద్యుత్‌ను నిలుపుదల ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

అముజూరు సొసైటీ అధ్యక్షుడిగా ఏడుకొండలు

కె.గంగవరం: అముజూరు-కూళ్ల గ్రామాలకు చెందిన అముజూరు సొసైటీ అధ్యక్షుడిగా సాదే ఏడుకొండలు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధికారుల నుంచి సొసైటీ సిబ్బంది ఉత్తర్వులు అందుకున్నారు. అధ్యక్షుడిగా ఏడుకొండలు నేడు(ఆదివారం) ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయన మాట్లాడుతూ సొసైటీ చరిత్రలో మొదటిసారిగా ఎస్సీ వర్గానికి అధ్యక్ష పదవి ఇవ్వడం సంతోషకరమన్నారు. తన పేరున ప్రతిపాదించిన రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, రామచంద్రపురం వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులకు ఏడుకొండలు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులుగా ఏడు కొండలు ఎంపికవడంపై సర్పంచ్ నానాపరపు కళ్యాణి, వైస్ ఎంపీపీ నీతిపూడి మధుబాల, పార్టీ నాయకులు మేడిశెట్టి శ్రీనివాస్, నానాపరపు శ్రీనివాస్, పెంకే రవిచంద్ర, గెద్దాడ సతీష్, గ్రామ దళిత నాయకులు తదితరులు అభినందించారు.



సాదే ఏడు కొండలు

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

కె.గంగవరం: మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ నాయకులు పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. మండలంలోని యండగండి, కోటిపల్లి, మసకపల్లి, పేకేరు, యర్రపోతవరం, సత్యవాడ, తామరపల్లి, కె.గంగవరం, కుడుపూరు, బ్రహ్మపురి, గుడిగళ్లబాగ గ్రామాల్లో శనివారం బీజేపీ నాయకులు కర్రి చిట్టిబాబు, గుర్రాల సత్యనారాయణ, కె.జగన్నాథరాజు తదితరులు పర్యటించి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏపీ రమణమూర్తి, కోడూరి జయలక్ష్మి, సలాది రామకృష్ణ, అర్జున్, పోలిశెట్టి త్రిమూర్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



అర్తమూరులో లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ తోట

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- ఆసరా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

కపిలేశ్వరపురం (మండపేట): మహిళాభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. అర్తమూరులో శనివారం ఆరు గ్రామాల పరిధిలోని డ్వాక్రా సంఘాల మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్తమూరు సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొలుగూరి విజయభాస్కరరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాస్, పలు గ్రామాల సర్పంచులు మాట్లాడారు. అర్తమూరు, తాపేశ్వరం, ఇప్పనపాడు, వెలగతోడు, పాలతోడు, మెర్నిపాడు గ్రామాల లబ్దిదారులకు డ్వాక్రా రుణమాఫీ లబ్దిని ప్రజాప్రతినిధులు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ ఆర్థిక సమస్యలెన్ని ఎదురైనా రాష్ట్రంలో మహిళా సంఘాల ప్రయోజనాలను నెరవేర్చడంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడూ వెనకాడలేదన్నారు. కరోనాలాంటి సమస్యలను వెంటాడినా పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్ కొవ్వూరి నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తేతలి భూపతిరెడ్డి, నల్లమిల్లి రామచంద్రారెడ్డి, కర్రి వీర్రెడ్డి, యువనేతలు గొలుగూరి సందీప్‌రెడ్డి, జయరామిరెడ్డి, మండ గోవిందరెడ్డి పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన కోసం జగనన్నే రావాలి

రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్

కాజులూరు: రాష్ట్రంలో అవినీతి రహిత పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా గెలుపొందాలని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అయితపూడి, తిప్పరాజుపాలెం శివారు పెద్దపాలెం తదితర గ్రామాల్లో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ పర్యటించి నాయకులు, కార్యకర్తలను కలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నదీ లేనిదీ ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గత తెలుగుదేశం హయాం నుంచి పాతుకుపోయిన దళారీ వ్యవస్థకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెల్లుచీటీ పలికారన్నారు. గతంలో ఏ చిన్న పని కావాలన్న ప్రజలు మండల, జిల్లా కేంద్రాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని ప్రతి పనికి అధికారులకు, నాయకులకు ముడుపులు చెల్లించాల్సి వచ్చేదన్నారు. జగనన్న అందుబాటులోకి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ ద్వారా అన్ని శాఖల అధికారులు స్థానికంగా అందుబాటులో ఉంటున్నారని, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఎవరికీ లంచాలు చెల్లించనవసరం లేకుండా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ మాత భారతి, వైస్ ఎంపీపీ పెద్దిరెడ్డి వెంకటరమణ, సర్పంచ్‌లు యాళ్ల మాణిక్యాంబ, పిల్లి కృష్ణమూర్తి, ఎంపీటీసీ ఆనాల సీత, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



అయితపూడిలో కార్యకర్తలు, ప్రజలకు సీఎం జగనన్న పథకాలను వివరిస్తున్న రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్

వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాజులూరు: వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గొల్లపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎస్.సౌజన్య అన్నారు. జాతీయ బోధకాలు నివారణ దినోత్సవం పురస్కరించుకుని శనివారం మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో విద్యార్థులకు పీహెచ్‌సీ వైద్యసిబ్బంది డీఈసీ మాత్రలు అందజేసి ఫైలేరియా వ్యాధి సోకే విధానాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గొల్లపాలెంలో స్థానిక అలయన్స్ క్లబ్ అధ్యక్షురాలు తాడి భువనేశ్వరిదేవి ఆధ్వర్యంలో సభ్యులు 'దోమ పుట్టకూడదు-దోమ కుట్టకూడదు' అనే నినాదంతో విద్యార్థులతో గ్రామ వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది నరాల రాజారావు, పలువురు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



గొల్లపాలెంలో జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు డీఈసీ మాత్రలు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

ముఖ్యమంత్రికి అండగా నిలవాలి

- వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ సూర్యప్రకాశ్
- ఆసరా సభలో పాల్గొన్న ఎంపీ బోస్, నియోజకవర్గ పరిశీలకుడు రఘురాం



మహిళలకు ఆసరా నమూనా చెక్కు అందిస్తున్న కోఆర్డినేటర్ సూర్యప్రకాశ్, ఎంపీ బోస్

రామచంద్రపురం రూరల్: మండలంలోని ద్రాక్షారామ మార్కెట్ యార్డులో ఎంపీపీ అంబటి భవాని అధ్యక్షతన వైఎస్సార్ ఆసరా కార్యక్రమం శనివారం ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు పెద్దపీట వేసి వారి అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. మండలంలోని 1504 సంఘాలకు గాను రూ.12,56,72,360 నాలుగో విడత ఆసరాగా అక్కచెల్లెమ్మల ఖాతాలో వేశారన్నారు. కులం, మతం, పార్టీ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సంక్షేమ పథకాల ద్వారా మేలు చేస్తున్నారన్నారు. అందుకే మహిళా లోకం అంతా సీఎం వెన్నంటి ఉండి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ ఇచ్చిన ఎన్నికల హామీల్లో 99 శాతం పూర్తిగా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు ఒమ్మి రాఘురాం మాట్లాడుతూ ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ నియోజకవర్గ ప్రజలకు విశేషమైన సేవలు అందించారన్నారు. ఆయన తనయుడు పిల్లి సూర్యప్రకాశ్‌ను మహిళలు ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. అనంతరం సీఎం చిత్రపటానికి మహిళలతో కలసి సూర్యప్రకాశ్ క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ పందు గోవిందరాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వట్టికూటి రాజశేఖర్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, డ్రాక్రా సంఘాల యానిమేటర్లు, అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత



కేశవరంలో క్రీడా సామగ్రిని అందజేస్తున్న వెంకన్నబాబు

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట మండలం కేశవరంలోని అంబేడ్కర్ యూత్ సభ్యులకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు తన సొంత ఖర్చులతో వాలీబాల్ క్రీడా సామగ్రిని అందజేశారు. గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏరియాను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చొరవతో గ్రావెల్‌తో మెరక చేస్తుండడంపై యూత్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. యువత అన్ని రంగాల్లో ముందుండాలని వెంకన్నబాబు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి తుపాకుల ప్రసన్నకుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు యడ్ల రవి, కొక్కిరి కామేశ్వరరావు, నేతల సుధాకర్, యడ్ల చిట్టిబాబు, గుత్తుల రాజు పాల్గొన్నారు.

గర్భిణుల సహాయకులు అవగాహనతో మెలగాలి



గర్భిణులకు పండ్లు అందజేస్తున్న దాత రుద్రమూర్తి

కపిలేశ్వరపురం: గర్భిణుల సహాయకులు అవగాహనతో మెలగాలని సీనియర్ గైనకాలజిస్ట్ కె.కన్యాకుమారి అన్నారు. అంగర పీహెచ్‌సీలో శనివారం పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా 73 మంది గర్భిణులను పరీక్షించారు. అందులో 15 మందికి మెరుగైన పరీక్షలు అవసరమని గుర్తించారు. గర్భిణులకు గ్రామానికి చెందిన బలుసు రుద్రమూర్తి సౌజన్యంతో పండ్లు, వేరు శనగ చిక్కీలను అందజేశారు. దాయను పీహెచ్‌సీ వైద్యాధికారి పీఎస్ఏస్‌డీ రత్నకుమారి, జీవీ గీతాంజలి, ఎంపీహెచ్ఈఓ జుత్తుక మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బీ రామారావు అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌వీ తాతపూడి మేరి, ఎంఎల్‌హెచ్ వీలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్
- పట్టణంలో గడప గడపకూ..

రామచంద్రపురం: రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. పట్టణంలోని 17వ వార్డు మధ్యనగర్, ముచ్చుమిల్లిలో శనివారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో సూర్యప్రకాశ్ పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా వారి పొందిన లబ్ధిని వివరించారు. కాలనీల్లో సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. సూర్యప్రకాశ్ మాట్లాడుతూ సీఎం పేదల కష్టాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలను నేరుగా ఇంటి వద్దకే చేరుస్తున్నారన్నారు. నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబంలో సంతోషం నెలకొందని, చెప్పిన మాటప్రకారం ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. సంక్షేమ పాలనను చూడలేని ప్రతిపక్షాలు ఏదో రకంగా రాష్ట్రంలో అశాంతిని సృష్టించాలనే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వాల కంటే భిన్నంగా ఎన్నడూ లేని విధంగా ప్రజలకే నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వ పథకాల సొమ్ములు ప్రభుత్వం జమ చేస్తుంటే ప్రజల సంక్షేమాన్ని చూడలేని ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని విమర్శించటం తగదన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాలన సాగిస్తున్నామని దానికి నిదర్శనంగానే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు నీరజనాలు పడుతున్నారని సూర్యప్రకాశ్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్మన్‌లు కోలమూరి శివాజీ, చింతపల్లి నాగేశ్వరరావు, పలువురు కౌన్సిలర్‌లు పార్టీ పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, వార్డు నాయకులు సానిపాటి రాంబాబు, కుడుపూడి బుజ్జి, దిగుమర్తి వీరబాబు, పిల్లి మణికంత, కుక్కల చిన్న, పిల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలోని మధ్యకొంపలు కాలనీలో గడప గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యప్రకాశ్ తదితరులు

క్రమశిక్షణకు ఎన్‌సీసీ దోహదం

కాజులూరు: విద్యార్థుల్లో క్రమశిక్షణనూ, దేశభక్తిని పెంపొందించేందుకు ఎన్‌సీసీ ఎంతగానో దోహదపడుతుందని 18వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ వి.సావన్ గౌడర్ అన్నారు. మండలంలోని గొల్లపాలెం జెడ్పీ హైస్కూల్లో కరప, కాజులూరు మండలాల్లోని గొల్లపాలెం, వేలంగి తదితర జెడ్పీ హైస్కూళ్లకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులకు రాత పరీక్ష, డ్రిల్ టెస్ట్, మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, బ్యాటిల్ క్రాఫ్‌లపై పరీక్ష జరుగుతున్నాయి.

పరీక్ష కేంద్రాన్ని శనివారం కమాండింగ్ అధికారి కల్నల్ వి.సావన్ గౌడర్, హవల్దార్ గోపాల్, హవల్దార్ చైన్‌సింగ్ తదితర ఎన్‌సీసీ ఆఫీసర్లు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ దేశరక్షణా బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందన్నారు. ఎన్‌సీసీ మిలటరీ శిక్షణకు పునాది అన్నారు. పరీక్షల నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గొల్లపాలెం ఎన్‌సీసీ ఆఫీసర్ జి.సునీల్ కుమార్, వేలంగి ఎన్‌సీసీ కేర్ టేకర్ బి.రాంప్రసాద్, స్కూల్ హెచ్ఎం పి.సుశీలమణి, స్టాఫ్ సెక్రటరీ పి.సత్యనారాయణ, వీవీఎస్ఎస్ మూర్తి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గొల్లపాలెంలో ఎన్‌సీసీ పరీక్ష కేంద్రంలో విద్యార్థుల డ్రిల్ టెస్ట్‌ను పరిశీలిస్తున్న ఎన్‌సీసీ అధికారులు

ఉచిత పశు వైద్య శిబిరం

రామచంద్రపురం రూరల్: మండలంలోని వెంకటాయపాలెంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యల్లమిల్లి సతీష్‌కుమారి ఆధ్వర్యంలో ఎంపీపీ అంబటి భవాని, జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు తాతపూడి ప్రసన్న విజయకుమార్‌లు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పశు వైద్యాధికారులు మేడిశెట్టి కృష్ణార్జున, పి.రామచంద్రరావు, ఎం. బిందు, కె.భావన జ్యోతి, సురేష్‌బాబు, ఏడీ ఒ.రామకృష్ణలు 46 మంది పాడి రైతులకు చెందిన 72 పశువులకు వైద్య సేవలు చేసి, ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ మేనేజర్ కశిరెడ్డి శివ రామకృష్ణ అందజేసిన రూ.10 వేలు విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. రైతులకు పాడి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వాలు అందజేస్తున్న సహకారం, పాడి పశువులకు సంక్రమించే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.



వెంకటాయపాలెంలో పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీ రామకృష్ణ

పుంతరోడ్లతో రైతులకు మేలు

కపిలేశ్వరపురం (మండపేట): మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించనున్న పుంత రోడ్లతో రైతులకు మేలు జరుగుతుందని ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్ అన్నారు. తాపేశ్వరంలో నిర్మాణంలో ఉన్న పుంతరోడ్లను, ఎస్సీ సామాజిక భవనం ఆవరణ మెరక పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీటీసీ పిల్లా సత్తిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు దాసరి లాజరు, గంధం సూరిబాబు, గనిశెట్టి సత్తిబాబు, సంఘ సభ్యులు ఉన్నారు.